## నిర్మాతలు:

డైరెక్షన్ :

బి. యన్. రెడ్డి

కథ - సీనేరియో - ఫోటోగ్రఫీ :

రామనాథ్

ఆడియోగ్రఫీ - ఆర్టు డైరెక్షన్ :

శేఖర్

పాటలు - మాటలు :

సముద్రాల వెంకటరాఘవాచార్య

సంగీతం :

చిత్తూరు వి. నాగయ్య

సహాయకుడు :

ఓ. పెంచలయ్య

ఎడిటింగ్ :

నారాయణ్

ప్రొడక్షన్ చీఫ్ :

కె. వి. రెడ్డి, బి. యస్‌సి. (ఆనర్సు)

ఆర్కెస్ట్రా:

మహాదేవన్, రామారావు, మణి, దుర్గన్న

ప్రొడక్షన్ :

న్యూటోన్ స్టూడియోస్, మద్రాస్

## పాత్రధారులు:

| | | |
|---|---|---|
| నాగయ్య | — | వేమ |
| లింగమూర్తి | — | వెంకయ్య |
| నారాయణరావు | — | సుకుమార్ |
| సుబ్బారావు | — | బలరామయ్య |
| గౌరీపతిశాస్త్రి | — | చెన్నడు |
| వెండుచింతల | — | హరిదాసు |
| అశ్వత్థామ | — | రంగడు |
| కుమారి | — | లక్ష్మి |
| సూర్యకుమారి | — | సీత |
| రాజరత్నం | — | విమల |
| పార్వతిబాయ్ | — | మంగమ్మ |
| శేషమాంబ | — | త్రిపురాంబ |

రామామణి, హేమలతా,

సత్యవతి

(ఇంకా మరికొందరు)

★

ఈ చిత్రంలోని పాటలు

హెచ్. ఎమ్. వి. & ఓడియన్ రికార్డులలో

వినండి

# ★ దేవత.... కథా సంగ్రహము

మంగమ్మ ఆవూరికల్లా ధనవంతురాలు. ఆస్తితోబాటు దయా, దైవభక్తీగల యిల్లాలు. ఆమెకొడుకు వేణుగోపాలమూర్తి సీమలో బారిష్టరు పరీక్షకు చదువుతున్నాడు. ఆమెకూతురు సీతమ్మ. వారి ఇంటిలో పనికత్తె లక్ష్మి.

లక్ష్మి మంచి కుటుంబములోనే పుట్టింది. కాని ఆమె తండ్రి వెంకయ్య త్రాగుబోతయి ఆస్తంతా పాడుచేసి, చివరికి కూతుర్ని పోషించలేక మంగమ్మగారింట్లో వుంచాడు. పనికత్తెగా వచ్చినా మంగమ్మ ఆమెను తన కూతురుతో సమానంగా పెంచింది. సీతమ్మనూ లక్ష్మినీ ప్రక్కన కూచోపెట్టుకుని పతివ్రతాధర్మాలు—దైవభక్తివిశ్వాసాలు నేర్పి ఆదర్శస్త్రీలనుగా పెంచి పెద్దవారిని చేసింది.

శీతకాలం సెలవులకు సీతమ్మ పల్లెకు వచ్చింది. వేణు సీమనుంచి మరునాడు ఇల్లు చేరుతున్నట్టు తంతివచ్చింది. అంతా సంతోషించారు. సీతమ్మ ప్రొద్దున్నే బండిగట్టుకుని రైలుదగ్గిరకు బయలుదేరుతుండగానే వేణు కారులో ముంగిట్లో తయారైనాడు. లక్ష్మి దృష్టినీళ్ళు పుచ్చుకుని వాకిట్లోకి వచ్చింది. ఆమెవంకే చూస్తున్నాడు వేణు. సీతమ్మ "మన లక్ష్మికాదూ"—అని పరిచయం చేసింది.

భోజనాలు—చెల్లెలికి బహుమానాలు—ఇష్టాగోష్టితో ఆరోజు వెళ్ళిపోయింది. కాని వేణు హృదయంలో లక్ష్మిరూపం బాగా హత్తుకు పోయింది. లక్ష్మి మామూలుగా ఆవులపాలు పిండుకుంటూ—చల్ల చిలుకుకుంటూ—బియ్యం దంచుకుంటూ ఆమె యింటి పనులలో మునిగి తేలుతూ వుండేది. వేణు చూపు ఎప్పుడూ లక్ష్మికోసమే వెదికేది. మన స్సామెకోసం పరువులుతీసేది. ఈ సంగతి తల్లీ చెల్లెళ్ళకుగాని, లక్ష్మికిగాని తెలీదు. అతడుకూడా ఆ మనోవికారం ఆపుకోవాలని ఎంతో ప్రయత్నం చేశాడు.

ఒకనాటి సాయంత్రం లక్ష్మీ వేణు మాత్రమే యింట్లోవున్నారు. వెంటనే తిరిగి వస్తామని పొరుగూరికి వెళ్ళిన మంగమ్మా—సీతమ్మా ప్రొద్దుపోయినా యింటికి రాలేదు.

లక్ష్మి మామూలు వేళకు వేణుకు భోజనం పెట్టింది. ఆ రోజు వేణు ఆమె అందాన్ని వొళ్ళంతా కన్నులు చేసుకుని త్రాగేశాడు. లక్ష్మి భోంచేసి పడుకుని నిద్రపోయింది.

వేణు మేడమీదకు వెళ్ళి కన్నులకు తట్టిన కామవికారాన్ని అడ్డుకోవాలని ఎంతో ప్రయత్నించాడు. అతని వివేకము పశుత్వానికీ పడుచుతనానికీ బానిసయిపోయింది.

యాదమరచి నిద్రపోతున్న లక్ష్మిదగ్గిరకు వెళ్ళాడు. ఆ మంచం మీద కూర్చోని ఆమెను ముట్టుకున్నాడు. ఆమె చివాలున లేచింది—తన యజమాని, అర్ధరాత్రి వేళ, ఒంటరిగా—తన ప్రక్కలో! ఆమె మనసు బెదరింది. ఏంచేస్తున్నదో—ఏమంటున్నదో తెలీదు—"మీరా" అన్నమాట అప్రయత్నంగా పెదవుల్లోనుంచి జారింది. "ఆఁ" అంటూ అతడామెను ఒగ్గరగా తన కౌగిలిలో—

స్మృతి తెలిసింది. ఏం ప్రయోజనం? ఆమె అమూల్యమైన శీలం అతడు అపహరించివేశాడు. ఆ దుఃఖంలోనే ఆమె తెల్లవార్చింది. ప్రొద్దుపోయి వచ్చిన మంగమ్మ సీతమ్మా ఈ సంగతే యెరుగరు. వేణు మిద్దెమీదికి వెళ్ళి ఆలోచించాడు. వివేకం మళ్ళీ తలయెత్తింది. ఆ పాప పరిహారం చెయ్యడం ధర్మమని అంతరాత్మ ప్రబోధించింది.

దొడ్లో భావిదగ్గర ఏడుస్తూవున్న లక్ష్మిని కలుసుకున్నాడు. తన పాపపరిహారంక్రింద ఆమెను పెళ్ళాడతానని ప్రమాణంచేసి నమ్మించాడు. అతనిమాట విశ్వసించి లక్ష్మి తన దుఃఖం మరిచిపోయింది.

వేణు బారిష్టరు ప్రాక్టీసుకు మద్రాస్‌లో మేనమామ బలరామయ్య గారింట్లో మకాం పెట్టాడు. బలరామయ్య పెద్ద ధనవంతుడు. ఆయన ఏకైక పుత్రిక విమలను పుట్టినప్పటినుంచీ వేణు కివ్వాలని ప్రయత్నం. ఆమెకు ఇంగ్లీషు, సంగీతం చెప్పించాడు. అన్నివిధాలా బారిష్టరు భార్య కాదగినదాన్నిగా చేశాడు. వేణు మద్రాస్ చేరిన తరవాత ఆ ఐశ్వర్యం, అధికారం, గౌరవం, స్నేహాలలో - ఆశామోహాల్లో పడిపోయాడు. మొట్టమొదట విమల పెళ్ళివిషయంలో వేణు సుముఖుడుగా లేకపోయినా, తరవాత మెత్తపడక తప్పలేదు. ఒప్పుకున్నాడు. పెళ్ళికి తల్లిరమ్మని బలరామయ్య మంగమ్మకి జాబు వ్రాశాడు.

ఈ మాట విన్నప్పుడు లక్ష్మి కుప్పలు కూలిపోయింది, సీతమ్మకు ఎదురుచెప్పలేక వారితో బయలుదేరి మద్రాసుకు వచ్చింది. ఆమెరాక వేణుకు అట్టే బాగుండలేదు. ఒకరోజు ఒంటరిగా చూసి తాను తన ప్రమాణం నిలబెట్టుకోలేక పోతున్నాననీ, దానిక్రింద కొంత డబ్బు తీసికొని యింకెవరినైనా పెళ్ళాడి సుఖించమనీ చెప్పాడు. లక్ష్మి కది చాలా క్రూరంగా కనిపించింది. ఆ మాటలే వినలేకపోయింది. పెళ్ళి చేసుకోమని మిమ్మల్ని నిర్బంధించను. నామనస్సులోనైనా మీభార్యగా బ్రదుకటానికి అనుజ్ఞ యివ్వండని కోరింది. ఆమాటలతో వేణు నిర్ఘాంత పడిపోయాడు. ఏం సమాధానం ఇచ్చేవాడో—అలోగానే సీతమ్మ వచ్చింది. అతడు దొంగవలె నెమ్మదిగా జారుకున్నాడు. లక్ష్మి ఒక రోజుకూడా అక్కడ ఉండలేకపోయింది. మంగమ్మగారితో చెప్పి మద్రాసు విడిచిపెట్టి సొంతవూరికి వెళ్ళిపోయింది.

లక్ష్మి తండ్రి వెంకయ్యకు ఈడొచ్చిన కూతుర్ని యికమీద పెళ్ళి కాకుండా వుంచటం యిష్టంలేకపోయింది. తమకు తగిన సంబంధం ఏర్పాటుచేసి పెళ్ళిముహూర్తం నిశ్చయించాడు. అందు కామె కన్నీరు పెట్టుకున్నది.

ఎలా చెపుతుంది? తాను కడుపుతో వున్నది. అయిదోనెల. ఎట్టకేలకు ధైర్యం తెచ్చుకుని కట్టలు తెగిన దుఃఖంతో చెప్పింది. వెంకయ్య



నిప్పయిపోయాడు. ఆమెను ముక్కలు ముక్కలుగా నరుకుదామన్నంత కోపం వచ్చింది. ముసలి చేయియెత్తి చెంపమీద—కొట్టాడు. ఇక ఈ వూళ్ళో నేను బ్రదకటం ఎలాగని వాపోయాడు. తన త్రాగుడే ఈఘోరానికి కారణం అని తలబట్టుకున్నాడు.

లక్ష్మి ఆ తండ్రి ఆవేదన గ్రహించింది. అతనిమాట వాస్తవం, తానా వూళ్ళోవుంటే ఆయన గౌరవం దక్కదు. ఆ రాత్రే అక్కడినుంచి బయలుదేరింది. ఎక్కడికి? అజ్ఞాతవాసానికి.

లక్ష్మి మదరాసునుంచి వెళ్ళినతర్వాత వేణు మనస్సు మారింది. విమల సహవాసానికి ఆటపాటలకు ఎడమైనాడు. విమలకు ఆ కారణం అర్థంకాలేదు. అడిగినా చెప్పలేదు. తనను పెళ్ళాడడం అతనికి యిష్టం లేదని ఆమె నిశ్చయించుకుంది. ఆ బలవంతపు పెళ్ళివల్ల ఉభయులకూ సంతోషంలేదు. అందువల్ల తన అనురాగంకోసం పాతరలాడుతున్న సుకుమారుని పెళ్ళాడటానికి నిశ్చయించుకుని ఆమె వెళ్ళిపోయింది.

దానితో వేణు రెంటికీ చెడిన రేవడ అయినాడు. మదరాసునుంచి బయలుదేరి మళ్ళీ పల్లెటూరు చేరుకున్నాడు. మంగమ్మ లక్ష్మికోసం విచారించింది. లక్ష్మి ఎక్కడికో చెప్పకుండా వెళ్ళిపోయిందనీ, వెంకయ్య చావు బ్రతుకుల్లో వున్నాడనీ తెలిసింది. అందరూ అతనియింటికి, వెళ్లారు. అతడు లక్ష్మికోసం ప్రలాపిస్తున్నాడు. ఆ అన్యాయం చేసినవాణ్ణి నిందిస్తున్నాడు. వేణు తనవల్ల ఆ కుటుంబానికి కలిగిన ఆపద కనులారా కన్నాడు. ఆ ముసలివాడు సీతమ్మ చేతుల్లోనే మరణించాడు. వేణు మనోవ్యథ పుక్కిలింత లయింది. తల్లిపాదాలమీదపడి తప్పు వొప్పుకుని క్షమాభిక్ష కోరాడు. లక్ష్మి ఎక్కడున్నా తీసుకొచ్చి పెళ్ళాడతానన్నాడు. ఎక్కడుంది?

దయామయుడైన ఒక హరిదాసు ఆమెకు ఆశ్రయం ఇచ్చాడు. అక్కడే లక్ష్మి ఒక శిశువును కన్నది. కాని అతని ఔదార్యం అతనికి

గండకత్తెర అయింది. కులటను యింట్లో పెట్టుకున్నాడని అతనిమీద ఊరివాళ్లు సమ్మెకట్టారు.

ఆసంగతి లక్ష్మి తెలుసుకుంది. తనవల్ల ఆయన బాధపడడం ఆమె కిష్టంలేకపోయింది. చిట్టిని వెంటబెట్టుకుని ఆయిల్లు విడిచిపెట్టి బయలు దేరింది. ఎక్కడికో—

వేణు ఆమెకోసం వెదకుతూ బయలుదేరాడు. వీరిద్దరూ కలుసు కుంటారా? ఆ కష్టజీవి తన కన్యాయంచేసిన ఈమగవాణ్ణి క్షమిస్తుందా? ఈ జీవితాలు చివరికి ఏమవుతయి?

---

# పాటలు—పద్యాలు:

★

మంగమ్మ:—రామా - భజనే మోదజనకమురా
నీ భజనే మోదజనకమురా
భవతరణమురా-రామా-రామా॥ భజనే॥

సీత:—నీ పరివారల గనరా
నీ కొరకై నా సాధనరా
పాదసేవకుల మొరవినరా
నీ బిరుదున కది సముచితమా రా॥ భజనే॥

పాలముంచినా నీటముంచినా
భారము నీదేరా-రామా-పాలన నీదేరా
వింటినిరా - విడువనురా
నీ చరణములా-మరువనురా.

మంగమ్మ & సీత:—
భజనే మోదజనకమురా-రామా

సీత:—గీ॥ కాంతసహానమ్ములును తోడి జనులమీద
ఆదరంబును విడువకుమమ్మ, అవియె
పొలతులకు దేవుడిచ్చిన భూషణములు;
సిరులు గలిగిన వేళ మైమరువరాదు,
కష్టములలోన ధైర్యంబు గలిగియుండు,
నాథు డనురాగ మొసగిననాడు-నొవ్వ
నాడినప్పుడు-పొంగకు, అలుగకమ్మ;
అత్తమామల తలిదండ్రులట్టు లెంచి
అత్తవారిల్లు పుట్టింటి యట్టుదలచి
మన కుటుంబాల కీరీతి మనుపవమ్మ
అనుచు గనుదోయి నశ్రువుల్ చినుక బలికె
జానకమ్మను బంపుచు జనకరాజు.

సీత & పార్టీ

రైతుజనములా పండుగదిన మిదిరా
కరువూ మాసి చనియేరా
పరువూ నిలిచేరా-భయమూ తొలగేరా॥ రైతు॥

పురులతో-సిరులతో-మురియగా-కలుగురా॥ రైతు॥

చేమంతులా-పలుపూబంతులా-
పూబంతులా-పూబంతులా-
మన గోమాతా కొసగేమా-
కొలిచీ నిలిచేమా-నిలిచీ పాడేమా॥ రైతు॥

సోదరునీ కని గోవులు మేతనాపుగా-
తమ తలల నూపుగా-
అందముగా కులుకుచునూ దరియునుగాదా
కడుమురియును గాదా-
కొమ్ములతో మమ్ములనూ నిమురునుగాదా
పొంగీ చనుగాదా॥ రైతు॥

రేపే సుదినమే-అన్నను కనుదినమే-
మన కెంతో పండుగదినమే-
హాయి హాయిగా-తీయ తీయగా-వింత వింతగా-
పసితనమూ తలచుకొనీ మురిసిపోదుమా
ఆడిపాడి సంతతమూ హాయిగ నేమా॥ రైతు॥

సీత:—వెండికంచాలలో వేడిబువ్వుందోయి-
పమిడికంచాలలో పాలబువ్వుందోయి-
తిందాము రావోయి జాబిల్లీ-
ఆడుకుందాము రావోయి జాబిల్లీ-
గిరులెక్కి తరులెక్కి తిరిగిచూసేవేల-
మరులెక్కి మబ్బులో మాయమయ్యేవేల
పగుగునా పోవోయి జాబిల్లీ
పోవోయి గునగునా జాబిల్లీ-



కొండెక్కిపోవోయి కురుకేరు తేవోయి
పండువెన్నెల పిండిపానకం తేవోయి-
తిన్నంగ పోవోయి జాబిల్లీ
అన్ననూ తేవోయి జాబిల్లీ॥

మంగమ్మ & సీత:— (రామదాసు చరిత్ర)

క్రూరకర్మములు నేరక చేసితి నేరములెంచకు రామా
మరువక యిక అభిమానముంచు నీ మరుగుజొచ్చితిని రామా
ఏ తీరున నను దయజూచెదవో ఇనవంశోత్తమ రామా
నాతరమా భవసాగర మీదను నళినదళేక్షణ రామా
శ్రీరఘునందన సీతారమణా శ్రితజనపోషక రామా
కారుణ్యాలయ భక్తవరద నిను గన్నది కానుపు రామా.

సీత:—గీ॥ పూర్వపుణ్యంబు కొలదిని పురుషుడనెద
రాత డెవరైన యెట్టివాడైనగాని
పడతి కిహపరదైవ మా పతియె తల్లి;
పతిపదాంభోజసేవయే పరమతపము,
పరమ సుఖదాయకమ్ము, సౌభాగ్యకారి,
సకలభయవారణమ్ము, భూషణము, ధనము;
పతిమనోభీష్టమున కాత్మ బలియొనర్చ
పూర్ణకాముని జేసిన పొలతిమిన్న
లన్నపూర్ణసమానలై అమరవినుత
చరితలైనారు; పతిభక్తి మరువకుండ
జానకీ! వారి ధర్మపథాన జనుము
అంచు అనసూయ సీత దీవించి పలికె.

విమల:—అదిగో అందియలారవళీ - జగమేరాపాడిపోయె
జాజీ పూదావి చల్లి - పోయె మెరుపల్లే మెరసి
అందాలాదీవి యామె - ఔనేమో దేవకాంత
కన్నారా చూచేలోనే - నన్నూ బందీనిజేసె
ఏలా నాజీవనిధులు - దోచీ కొంపోవునామె
నామనసూ విడలేదా - కనదా కనికార మింత। అదిగో॥

**విమల:**—జాగేల? వెరపేల? త్రాగుము
రాగసుధారసమూ-అనురాగ సుధారసమూ-
సుఖమే కాదా జీవనఫలమూ
జీవనమే సుఖమూ॥ జాగేలా॥

నేడో రేపో తనువూ వయసూ
రాలిపోయేవే—
చేతికందిన సౌఖ్యరాశీ
ఏలకాదనెదోయ్॥ జాగేలా॥

పరము గిరము కలదో లేదో
ఇహము నిజమోయీ-
నీవీ యిలలో పొందేసుఖమే
పరమసుఖమోయీ-ఆ-
అమరసుఖమోయీ॥ జాగేలా॥

ఎపుడో మరచిన మాటలకొరకై
భీతిపడకోయీ
లేని నీతికి ఉన్న నీదూ
బ్రదుకు బలినిడకోయ్—మిగిలిన
బ్రదుకే బలినిడకోయ్॥ జాగేలా॥

**సీత:**—ఊగెదా-ఉయ్యాలా-తూగుటూయెలా
తూగుటూయెలా పుదీగె లూయెలా-
మనసుదీర ఊగెద నే తూగుటూయెలా-
జవజవ తరులూ-ఇటునటు నొరుగా
జలజల పువ్వులా వానలుగురియా-
తారాపథమూ దనుకా-ఊగేదా ఉయ్యాలా
తరువుల కొనలా-చివురులు నిమిరీ
విరిసెడు విరులా-సొగసులు గనుచూ
ఊగెదా-
మెలమెల కదలీ-కిలకిల నగుచూ
కొలకొల పలికే-చిలుకల వెనుకా



రాచిలుకల వెనుకా-ఎగిరిపోయెదా
నే నెగిసిపోయెదా-
సురవన సుమపరిమళముల దోచితెచ్చెదా
మన భూములకా దేవతలను తోడి తెచ్చెదా
మనవారల కా వైభవమూ పాడగలనుగా
పాడెదా-మోదముగా-హాయిమీరగా-నెమ్మేను పొంగగా
హిమగిరితలపై-యొగువను నిలిచీ
గరువము చెలగా-చూతునుగా-

మన భారతభువి నెల్లా
మన భారతభువి యెల్లా-
చూతునుగా-మృదు మధురముగా-హృదయము కరుగా
భారతజననీమహిమా-పాడెదా-మోదముగా.

**విమల:**—మగవారి నిలా నమ్మరాదే చెలీ-రాదే చెలీ-నమ్మరాదే చెలీ-
మగవారి నిలా నమ్మరాదే చెలీ-
వాదే చెలీ-అపవాదే చెలీ-మగవారి నిలా నమ్మరాదే చెలీ॥ మగ॥
మోసకారి కాముదాసులమాటలు నీటిమూటే చెలీ॥ మగ॥
వాంఛ కొనసాగు నందాక నే-తమ వాంఛ కొనసాగు నందాక నే
ప్రేమానుబంధాలు-ఆమీదటా-మనమో మైననూ చూడబోరే చెలీ
మనమేమైననూ చూడరారే చెలీ-మగవారి నిలా నమ్మరాదే చెలీ॥

**విమల:**—

నిజమో-కాదో-యమునాతటిలో రాధామాధవలీలా-నిజమేమీలీలా
సుందరతరమే-శోభాకరమే-నిజమే మీలీలా-ఈలీలా॥ నిజమో॥

చంద్రిక నీవు-చందురు డతడు-మధురమధువు నీవు-అతిలోక
మాధుర్యము అతడు-మీరూ-ప్రేమరూపులుగా...॥ నిజమో॥

ప్రేమలీల తోలుకాదా...నడచెదరీ జగతీ-మృదుగతీ
నడిపెదరీ జగతీ-మీదారిని-అనుకరించు జగతీ...॥ నిజమో॥

విమల:—ఎవరు మాకింక సాటి-వేరె ॥

యిల సాటిలేనీ జంటామాది ॥ ఎవరు॥

పరమస్వేచ్ఛా జీవులమై - మింటనెగిరే విహంగులవంటీ
ధీరవాహినివెంటా - కులికిపోవుదమా సఖా ॥ ఎవరు॥

ఏటికోవల పూవులతోటా - లేత వెన్నెల పందిరిలోనా
దేవతలనుమించీ - సౌఖ్యడోలా కేళీ దేలా ॥ ఎవరు॥

పాపములేని తాపములేని - ప్రేమభూమికి పోదామా
శాంతీ సౌఖ్యము రాజ్యముచేసే
ప్రేమభూములకు పోవుదమా ॥ ఎవరు॥

మంగమ్మ:—ఎన్నోనోములు నోచినగానీ ఈ నరజన్మము దొరకదురా-
ఈజన్మంబున జేసిన కర్మమె-ముందటి జన్మకు మూలమురా-
సత్యము ధర్మము ప్రేమము కరుణా-ఉత్తమగతికీ సాధనరా-
పలికి బొంకినా-పాడిమీరినా-బ్రదుకే నాశనమూరా-
మూడుగోజులా ముచ్చటకొరకై-బూడిద సేయకురా-బ్రదుకూ
బూడిద సేయకురా-ఈనరజన్మము చెరుపకురా-
చెరుపకురా...ఎన్నోనోములు నోచిన ఫలమిది
ఈనరజన్మము చెరుపకురా—

హరిదాస్:—శా॥ లావొక్కింతయు లేదు ధైర్యము
విలోలంబయ్యె ప్రాణంబులున్
ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె
తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడున్
నీవే తప్ప నితఃపరం బెరుగ
మన్నింపం దగున్ దీనునిన్
రావే యీశ్వర! కావవే వరద!
సంరక్షించు భద్రాత్మకా! (—భాగవతం)